# వర్ణచిత్రం

(1988)

"ఈ ఇరుకు గదిలో చాలీచాలని జీతం డబ్బులతో నేను సంసారం చేయలేక పోతున్నాను బాబూ"

భార్య ముఖం లోకి ఒక్కమారు చూసి, గీస్తున్న బొమ్మవైపు చూపు మరల్చుకున్నాడు. సుందరయ్య-నెలకో మారైనా ఆవిడీ మాట అంటూనే ఉంటుంది.

"ఏమైందిప్పుడూ" అడగాలనే వూరుకున్నాడు.

"ధరలెలా పెరిగి పోతున్నాయో మీకేం తెల్సినట్టు లేదు-పూర్వం మనిద్దరమే-ఇప్పుడు చంటాడి ఖర్చు కూడా! మీరేమీ పట్టించుకోరు!"

సుందరయ్యకు అర్థమైందామె విసుగు.

అతను డబ్బు గురించి ఆట్టే తాపత్రయపడడు, జీవితంలో "సర్దు కోవడం" బాగా అలవాటు చేసుకున్నాడు. మనిషికి తృప్తి అనేది ఎప్పటికీ వుండదని అతని అభిప్రాయం. మానవుడు ఆశాజీవి. ఆ ఆశలు అనంతం. కొన్ని ఆశలు తీరినా, మరెన్నో ఆశలు అడియాసలుగానే మిగిలిపోతుంటాయి. వాటిని అందుకునే తాపత్రయంలో పరుగు అవసరం అనుకుంటాడతను.

"ఎంత పొదుపుగా వాడినా డబ్బు సరిపోవడం లేదు. సంపాదన పెరిగే ఆలోచనేదైనా చేయరాదూ?"

సుందరయ్య ఏం మాట్లాడలేదు.

"అత్యవసరమైన వస్తువులు కొనుక్కోడానికి కూడా నెలలూ సంవత్సరాలూ వాయిదాలు వేయాల్సి వస్తోంది. దానికితోడు ఇల్లుకూడా ఎంత ఇరుకైపోయిందో చూడండి! ఒక మూల వంట, ఒక మూల మంచం-మరో మూల మీ పెయింటింగ్ సామాగ్రి! పిల్లాడి ఉయ్యాల వూపడానికైనా వీల్లేక పోతోంది! నేనన్నానంటే మీకోపం వస్తుం

దేమోగానీ ప్రతినెలా కేన్వాసులో, కార్డుబోర్డులో రంగులో కొంటూనే ఉంటారు. కానీ వాటివల్ల లాభం నాకే మాత్రం కన్పించటం లేదు. అవి పేరుకుపోయి ఇంట్లోవున్న కాస్త స్థలాన్నీ మింగేస్తున్నాయి"

తన పెయింటింగ్స్ విలువ భార్యకు తెలియదు-తెలిసేట్లు చెప్పినా ఆమె కర్థంకాదు-ఆ విషయం పెళ్ళయిన కొత్తలోనే తెల్సు కున్నాడు సుందరయ్య. ఏ రకమైన లాభమైనా డబ్బురూపంలో లేక పోతే ఆమె గుర్తించదు!

ఈ ఇరుకు జీవితంలో బొమ్మల ద్వారా తనెంత ఆనందాన్ని పొందుతున్నాడో ఆమెకు చెప్పినా అర్థంకాదు అనుకున్నాడతడు. సుందరయ్యకు తను గీసిన చిత్రాల మీద విపరీతమైన గౌరవం, ఇష్టం. ఎప్పటికైనా ఆ రంగుల చిత్రాలే తన జీవితంలో వెన్నెలలను విరబూయిస్తాయనీ అతడి నమ్మకం-ఎప్పుడో చదువుకునే రోజుల్లో అతను తొలిసారిగా వేసిన ఒక వర్ణచిత్రానికి బహుమతి రావడం, జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ఆ బహుమతి నందుకోవడం అతనిలోని నమ్మ కానికి కారణం కావొచ్చు.

చిన్నతనంలోనే తల్లీ దండ్రీ పోతే మేనమామ వద్ద పెరిగేడు సుందరయ్య-తనలోని చిత్రకారుడిని వెలికితీసి ప్రోత్సహించిందికూడా ఆయనేనని సుందరయ్య విశ్వాసం. అనుభవాలను ఆలోచనలు పదును పెట్టే ఆ రోజుల్లోనే జీవితమంటే ఏమిటో కొంత తెల్సింది. ఒకరి కోసం త్యాగం చేయడంలో గల మానవత, ఒకరి అభివృద్ధికి నిస్వా ర్థంగా చేయూత నివ్వడంలో ఉండే ఆనందం ఆయననుండే తెల్సుకు న్నాడు సుందరయ్య. ఇరుకు జీవితం గడుపుతూనే విశాలంగా ఆలో చించడం నేర్చుకున్నాడు.

ఆ సాయంకాలం సుందరయ్య కంపెనీనించి తిరిగొచ్చేసరికి-ఇంట్లో కొంత మార్పు కన్పించింది. ఫ్రేములు కట్టిన అతని పెయిం

టింగ్స్ నన్నిటినీ దగ్గరగా ఒక మూల పేర్చి, వాటికో చెక్క పెట్టెను అడ్డంగా పెట్టింది అతని భార్య-ఆ చెక్కపెట్టె సొగసు కన్పించకుండా దానిపై నొక పువ్వుల గుడ్డ పరిచింది.

"ఇప్పుడు గది కాస్త విశాలంగా వున్నట్టులేదూ? మీ క్కావలసిన పెయింటింగు నన్నడిగితే తీసి యిస్తాను" అంది.

రెక్కలు విరిచి కట్టిన పావురం అతని మెదడులో మెదిలింది-మాట్లాడకుండా తలూపేడు.

* * *

సుందరయ్య కొడుకు అడుగు వెయ్యడం మొదలు పెట్టేడు-భార్య మళ్ళీ గర్భవతి.

"ఉదయం నేనిక్కడ పెట్టిన కుంచెలేమయ్యాయి?" సుందరయ్య అడిగాడు భార్యని.

"వీడికి నడకొస్తోందిగా వాటిని లాగేస్తుంటే నేనే తీసి ఆ పై అలమాల్లో పెట్టాను" అంటూ వాటిని తెచ్చి అందించింది.

కొడుకు తన కుంచెలు లాగేడంటే ఆశ్చర్యమనిపించింది సుందరయ్యకి. వాడు తనలా ఓ ఆర్టిస్టు అయ్యేకంటే తన మావయ్యలా దొడ్డ మనసున్న వ్యక్తిగా రూపు దిద్దుకుంటేనే తన కానందం.

"మన బాబుకి మంచి పేరు ఆలోచించేనండోయ్" అంది సుందరయ్య భార్య కొడుకు పుట్టినప్పుడు.

"వీడి పేరు సీతారామయ్య అదెప్పుడో నిర్ణయమైపోయింది" అన్నాడు సుందరయ్య.

"అదేవిటి మీకులోగానే అంత పాత పేరా?"

"సీతారామయ్య మా మామయ్య. నాకు జీవితాన్నిచ్చిన వాడు. నా భవిష్యత్తు కోసం తన సుఖాన్ని త్యాగం చేసినవాడు. ఆయనకేమీ

చెయ్యలేకపోయాను. ఈ మాత్రం కృతజ్ఞతన్నా..." ఆ పై మాట్లాడ లేదు. అంతే! ఆ పేరే ఖాయమైంది.

సీతారామయ్యలాంటి మేనమామలు నూటికొక్కరు! అనుకున్నాడు సుందరయ్య. ధూళిపట్టిన కుంచెల్ని శుభ్రంచేసి కొడుకును దగ్గరకు తీసుకుని వాడి కందించి వాడి ఆనందంలో తనూ పంచుకున్నాడు.

ఆ సంవత్సరం స్థానిక చిత్రకళా పరిషత్తువారు ప్రదర్శన ఏర్పాటు చేస్తే మిత్రుల ప్రోద్బలంతో తానూ ఆ ప్రదర్శనలో పాల్గొన్నాడు సుందరయ్య. అంతకు ముందు వేసిన చిత్రాలతో పాటు ఎప్పటినించో మనసులో మెదుల్తూ కేన్వాస్ మీదికి జారని ఓ కొత్త చిత్రాన్ని కూడా చిత్రించి అందులో ప్రదర్శించేడు.

ఆ చిత్రకళా ప్రదర్శనకు స్థానిక పెద్దలెందరో వచ్చారు. సాంస్కృతిక శాఖామంత్రి ప్రదర్శనను ప్రారంభించి ఉపన్యసించేరు.

"ఇంత చక్కని బొమ్మలు వేయగల చిత్ర కారులు ఈ జిల్లాలో మన రాష్ట్రంలో వుండడం ఎంతైనా సంతోషించ వలసిన విషయం. ఇలాగే నటూలూ రచయితలూ కూడా ఎందరో వుండి వుండొచ్చు. అటువంటి కళాకారులందరి కోసం ఇక్కడొక కళాక్షేత్రాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా వుంది. అందుకు నేను నా శాయకకులా కృషి చేస్తానని హామీ యిస్తున్నాను" అంటూ ఓ వాగ్దానాన్ని ప్రజల మధ్యకు విసిరేశారు. కళాకారులు తప్ప తతిమ్మా వారంతా హాలుఅదరిపోయేలా చప్పట్లు కొట్టేరు. కొన్నివాగ్దానాలుచప్పట్లు హోరు లోనే అంతమైపోతాయని అక్కడి కళాకారులకు బాగా తెలుసు.

మూడు రోజులు సాగిన ఆ చిత్రప్రదర్శనకు సుమారొకవంద పెయింటింగ్స్ వచ్చాయి. వాటిల్లో కొన్ని రేఖా చిత్రాలు- కొన్ని ఓరియంటల్ పెయింటింగ్స్, మరికొన్ని మోడరన్ ఆర్ట్‌కి సంబంధించిన చిత్రాలు.

ప్రదర్శనకు వచ్చిన వాటిల్లోంచి మూడు చిత్రాల నెంచి మూడో రోజున బహుమతులు ప్రకటించారు న్యాయ నిర్ణేతలు.

మొదటి బహుమతి సుందరయ్య ఇటీవల చిత్రించిన 'శ్రీ-విలువ'కు వచ్చింది. బహుమతిగా నూట పదహార్లిచ్చారు. ఆ చిత్రం ఇంచు మించు ప్రతి ఒక్కరినీ ఆకర్షించింది.

ఎత్తుగా వుండే ప్రదేశానికి రిక్షాను లాక్కుని పోతుంటాడు రిక్షా వాలా. అతని కండలు శ్వేదంతో తడుస్తుంటాయి. ఆ టాపు లేని రిక్షాలో అతని ఎనిమిదేళ్ళ కూతురు కూర్చునివుంటుంది. ఆ అమ్మాయి కాళ్ళ వద్ద సంసారానికి కావల్సిన సామాను కొంత వుంటుంది, ఆ అమ్మాయి ముఖంలో ఆనందం! తండ్రి ఒక్కడూ ఆ బరువును లాగలేక పోతున్నాడని కాబోలు రిక్షా వానికి పదేళ్ళ కొడుకు రిక్షా వెనుక వుండి తోస్తూ అతనికీ సాయపడుతున్నాడు, ఆ వెనుక వయ్యారంగా నడుస్తూ రిక్షా వాని భార్య. కాళ్ళకి కడియాలు. తల నిండా పూలు. జీవకళనుట్టిపడే కళ్ళు, ఆమె ముఖంలో సంతోషం సంతృప్తి!

ఆయిల్ పెయింట్స్‌తో పెద్ద కేన్వాస్‌పై చిత్రించిన ఆ చిత్రం తాలూకు అందం విలువ చూడ వలసిందేగాని మాటల్లో చెప్ప వలసిందికాదు.

"ఇన్నాళ్ళకి మీ శ్రమకి ప్రతిఫలం ముట్టింది. ఎప్పుడూ ఇలాంటి బొమ్మలే వేస్తూండండి" అంది సుందరయ్య భార్య ఆ రాత్రి. తాను వేసిన మిగిలిన బొమ్మలు కూడా అంతే విలువైనవని సుందరయ్య చెప్పాలనుకున్నాడు కానీ చెప్పలేదు.

"కిరాణా వాడికీ- పాల వాడికీ ఎప్పుడూ పూర్తిగా చెల్లించేది లేదు. అనుకోకుండా వచ్చిన సొమ్ము కదా...."

భార్య అనేదేమిటో గ్రహించేడు సుందరయ్య. మౌనంగా

బయటకు వెళ్ళి వాకిట్లో పరుచుకున్న వెన్నెల అందాల్ని చూస్తూ ఆలోచించడం మొదలు పెట్టేడు.

వెన్నెలలో ఎన్ని అందాలు? ప్రకృతిలో ఎన్ని రంగులు? ప్రకృతిలోని ఆ అందాలన్నీ కేన్వాస్ పైకి తెప్పించగలననుకోవడం చిత్రకారుడి భ్రమే! ప్రకృతిలో వున్న ఎన్నో రంగులలానే జీవితంలో కూడా, ఎన్నో అనుభూతులూ, కోర్కెలు. ఆశలూ, ఆశయాలు. అనుభవాలూ, ఆ మాటకొస్తే జీవితమే ఓ రంగుల చిత్రం కాదూ?

ఆ మర్నాడు సుందరయ్య యింటికి తెచ్చిన వస్తువుల్ని చూసి అతని భార్య ఆశ్చర్యపోయింది.

"ఏమి టివి?"

"దీన్ని ఈజిల్ అంటారు, బొమ్మలు వేసుకునే స్టాండు. మనక్కావల్సిన ఏంగిల్‌లో వుంచి బొమ్మల్ని నిల్చునే వేసుకోవచ్చును. ఈ రెండోది రంగులు కలుపుకునే పేలట్"

"ఇప్పుడెందుకివీ? రాక రాక ఏదో ఒక బొమ్మకి డబ్బులొస్తే వాటిని లాగేనా ఖర్చుచేసేది? ఇంత కంటె ఎన్ని అవసరమైన ఖర్చు ల్లేవు?"

"ఎప్పట్నించో కొనాలనుకుంటున్నాను. ఎలాగూ బొమ్మల వల్లి వచ్చిన సొమ్మేకదా అని...." అంతకు మించి చెప్పలేక పోయాడు.

"డబ్బుందికదాని కొనుక్కొస్తే సరిపోయిందా? వీటన్నిట్ని పెట్టేందుకు చోటెక్కడుందీ కొంపలో? నా బాధ మీ కర్థం కాదు. మన నిర్వాకానికి మరో ప్రాణి కూడ భూమ్మీద కొస్తోంది. ఈ మారైనా ఓ రెండు గదులున్న యిల్లు చూడండి— ఆటక వున్న యిల్లయితే కొంత పనికి రాని సామాను దానిమీద పడెయ్యవచ్చు"

ఆ విషయమై ఆ తర్వాత మరి ఆలోచించనే లేదు సుందరయ్య.

0 0 0

"నే చెప్పిందేం చేశారూ?" అడిగింది సుందరయ్య భార్య చంటాడిని ఒళ్ళోకి తీసుకుని కూర్చుంటూ.

"దేని గురించీ" ఈజిల్ మీది పెయింటింగ్‌కు తుది మెరుగులు దిద్దుతూనే అడిగాడు.

"అదే.ఇంటిని గురించి. ఇద్దరుగా వచ్చాం యీ గదిలోకి. నలుగురయ్యాం"

"చూస్తున్నావుగా- ఖర్చులూ"

"అప్పుడే ఏమయిందీ? ముందుంది పండుగ? వచ్చే యేడు పెద్దాడిని స్కూల్లో వేయాలి- పుస్తకాలకనీ, బట్టలకనీ..."

సుందరయ్య చిత్రంలో లీనమయ్యేడు.

"ఖర్చులు పెరుగుతున్నాయని భయపడి మానుకోవడం పురుష లక్షణం కాదు- ఖర్చులకు తగ్గట్టు సంపాదించాలి"

భార్య అనేదేమిటో అతనికి తెలుసు. ఏ ఓవర్ టైమో చేసి పగలూ రాత్రీ కష్టపడైనా సరే సంపాదించాలని ఆమె అభిప్రాయం

తమకు కేటాయించిన పని డూటీటైంలో చేయకుండా ఓవర్. టైంలో చేసేవారూ, పై వారికి భజన దాసులై పనిచేయకుండానే ఓవర్ టైంచేసుకునే వారూ కంపెనీలో చాల మందే వున్నారు.కానీ వారి కోవలోకి జేరి తన అసమర్థతను చాటుకోవడం సుందరయ్య కిష్టం లేదు. ఆ మాట కొస్తే అతను చేసే వుద్యోగమే అతని తెలివితేటలకు తగినది కాదని అతని నమ్మకం. బతకడానికి డబ్బు కావాలి కాబట్టి ఆడబ్బు సంపాదించడానికి ఏదో ఒక పని చెయ్యాలి కాబట్టి సుందరయ్య ఆ కంపెనీలో పని చేస్తున్నాడు. అక్కడ పని చేసే మనుషుల్లో అతనికి ఆత్మీయత కన్పించేది కాదు. వారిలో కుంచించుకు పోయిన స్వభావం కన్పించేది. గానుగల్ని తిప్పే ఎద్దుల్లా తప్ప ఆలోచించ గల మెదడున్న మనుషుల్లా అక్కడి జనం ఉండరని అతను చాలా మార్లే

అనుకున్నాడు. కొన్ని వందల చదరపు గజాల స్థలంలో వున్న ఆ కంపెనీ కంటే అతను నివశించే ఒక్కయిరుకు గదే ఎంతో విశాలంగా కన్పించేది!

"నేను మాట జారి చెడ్డదాన్నవుతున్నానేగాని మీరు మీ మార్గం నుంచి ఒక్క అంగుళం యివతలికొచ్చి ఆలోచించలేదు" మూతి ముడిచేసుకుంది సుందరయ్య భార్య.

క్షణమాగి ఆమె వంక చూశాడు సుందరయ్య. పిల్లాడికిపాలిస్తోం దామె! అరమోడ్పు కన్నులతో తల్లి ఒడిలో. పడుకుని ఆత్రంగా పాలు తాగే చంటాడిని చూస్తే ముచ్చటేసింది. ఆ దృశ్యం అతని కెంతో మనోహరంగా తోచింది. రెప్ప వాల్చకుండా కొంత సేపు చూస్తూనే వుండిపోయాడు. ఆ దృశ్యం అతనిని రెండు రోజులు వేటా డింది. మూడో రోజుకల్లా 'మాతృమూర్తి' అనే కేప్షన్‌తో ఒకచిత్రం సృష్టించ బడిందాయనకుంచ నుంచి. ఆ చిత్రమే ఆ తర్వాత కాలంలో అతనికి మంచి పేరు తెచ్చిపెడుతుందని అతనికి గాని అతని భార్యకు గాని అప్పుడు తెలీదు.

ం ం ం

ఏళ్ళు గడుస్తున్నాయి. సుందరయ్య పిల్లలు పెరిగి పెద్దవారౌ తున్నారు. వాళ్ళ బాగోగులు ఆయన భార్య చూసుకుంటుంది.. ఆమె పోరు పడలేక ఎలాగో రెండు గదులు పోర్షన్‌లోకి మారేడు సుందరయ్య అతని జీవనసరళిలోనూ మార్పొచ్చింది.

"ఉన్న కాసింత చోటునూ ఈయన బొమ్మలే ఆక్రమించేస్తు న్నాయి. చదువు కోడానికీ, స్నేహితులొస్తె కూర్చొని మట్లాడుకోడానికి ఇంట్లో చోటే లేకుండా పోతోంది. వాటిని అమ్మేసినా కొన్ని అవ సరాలు తీరేవి" చిన్నకొడుకు తల్లితో అనడం విన్నాడు సుందరయ్య. అతనికి కోపం రాలేదు.

మరో రెండేళ్ళకే సుందరయ్య పెద్ద కొడుక్కి ఉద్యోగ మొచ్చింది. పెళ్ళికూడా అయింది. కోడలొచ్చాక సంసారం మూడు గదుల ఇంట్లోకి మారింది.

ఇన్ని మార్పులొచ్చినా ఇల్లు చాలటం లేదనీ, సంపాదన సరి పోవటం లేదనీ సుందరయ్య భార్య సాధింపు సాధింపులానే వుండి పోయింది. సుందరయ్య ఏమీ చెయ్యలేని పరిస్థితిలో వుండిపోయాడు ఈ లోగా చేసింది చాలును ఇక విశ్రాంతి తీసుకోమని కంపెనీ సుంద రయ్యను రిటైరు చేసింది.

సుందరయ్య కిప్పుడు పూర్తి విశ్రాంతి. నెలకు మూడొందల రూపాయల పెన్షనూ. అంతవరకూ వేసిన దాదాపు యాభై చిత్రాలే అతని ఆస్తులు.

క్రమేణా కాల ప్రవాహంలో విలువలు మారుతుండడం గమ నించేడు. సుందరయ్య పనికి రాని చాల సామాన్లతోబాటు సుందరయ్య వేసిన చాలా చిత్రాలు కూడా నెమ్మదిగా అటక ఎక్కేశాయి.

అయితే రోజు మొత్తంమీద ఎక్కువ ఖాళీ దొరకడంవల్లనో, మనస్తాపం ఎక్కువవడం వల్లనో ఏమో ఇప్పుడు చిత్రాలు ఎక్కువ. గానే గీస్తున్నాడు సుందరయ్య. కానీ వాటిల్లో ఏదో మార్పువచ్చింది.

అంతర్లీనంగా ఏదో సందేశమో, జీవిత చిత్రణో, అస్తవ్యస్త సాంఘిక పరిస్థితులో....ఆ చిత్రాల్లో ముఖ్యంగా తొంగి చూసేవి.

రాజధాని నగరంలో భారీ ఎత్తున ప్రభుత్వం జరప తలపెట్టిన చిత్రకళా ప్రదర్శనకు సుందరయ్య చిత్రాల్ని కూడా పంపమని అతని ఆప్తమిత్రుడు రాఘవయ్య సూచిస్తే కాదనలేకపోయాడు సుందరయ్య. కొత్తగా వేసిన చిత్రాలతో పాటు అటక పైనున్న చిత్రాల్లోంచి కొన్నింటిని ఎంపికచేసి; వాటిని రాఘవయ్య ద్వారానే పంపేడు.

అనుకున్నాడు. కొన్ని వందల చదరపు గజాల స్థలంలో వున్న ఆ కంపెనీ కంటే అతను నివశించే ఒక్కయిరుకు గదే ఎంతో విశాలంగా కన్పించేది!

"నేను మాట జారి చెడ్డదాన్నవుతున్నానేగాని మీరు మీ మార్గం నుంచి ఒక్క అంగుళం యివతలికొచ్చి ఆలోచించలేదు" మూతి ముడిచేసుకుంది సుందరయ్య భార్య.

క్షణమాగి ఆమె వంక చూశాడు సుందరయ్య. పిల్లాడికిపాలిస్తోం దామె! అరమోడ్పు కన్నులతో తల్లి ఒడిలో. పడుకుని ఆత్రంగా పాలు తాగే చంటాడిని చూస్తే ముచ్చటేసింది. ఆ దృశ్యం అతని కెంతో మనోహరంగా తోచింది. రెప్ప వాల్చకుండా కొంత సేపు చూస్తూనే వుండిపోయాడు. ఆ దృశ్యం అతనిని రెండు రోజులు వేటా డింది. మూడో రోజుకల్లా 'మాతృమూర్తి' అనే కేప్షన్‌తో ఒకచిత్రం సృష్టించ బడిందాయనకుంచ నుంచి.ఆ చిత్రమే ఆ తర్వాత కాలంలో అతనికి మంచి పేరు తెచ్చిపెడుతుందని అతనికి గాని అతని భార్యకు గాని అప్పుడు తెలీదు.

o o o

ఏళ్ళు గడుస్తున్నాయి. సుందరయ్య పిల్లలు పెరిగి పెద్దవారౌతున్నారు. వాళ్ళ బాగోగులు ఆయన భార్య చూసుకుంటుంది.. ఆమె పోరు పడలేక ఎలాగో రెండు గదులు పోర్షన్‌లోకి మారేడు సుందరయ్య అతని జీవనసరళిలోనూ మార్పొచ్చింది.

"ఉన్న కాసింత చోటునూ ఈయన బొమ్మలే ఆక్రమించేస్తు న్నాయి. చదువు కోడానికీ, స్నేహితులొస్తే కూర్చొని మట్లాడుకోడానికి ఇంట్లో చోటే లేకుండా పోతోంది. వాటిని అమ్మేసినా కొన్ని అవ సరాలు తీరేవి" చిన్నకొడుకు తల్లితో అనడం విన్నాడు సుందరయ్య. అతనికి కోపం రాలేదు.

మరో రెండేళ్ళకే సుందరయ్య పెద్ద కొడుక్కి ఉద్యోగ మొచ్చింది. పెళ్ళికూడా అయింది. కోడలొచ్చాక సంసారం మూడు గదుల ఇంట్లోకి మారింది.

ఇన్ని మార్పులొచ్చినా ఇల్లు చాలటం లేదనీ, సంపాదన సరి పోవటం లేదనీ సుందరయ్య భార్య సాధింపు సాధింపులానే వుండి పోయింది. సుందరయ్య ఏమీ చెయ్యలేని పరిస్థితిలో వుండిపోయాడు ఈ లోగా చేసింది చాలును ఇక విశ్రాంతి తీసుకోమని కంపెనీ సుంద రయ్యను రిటైరు చేసింది.

సుందరయ్య కిప్పుడు పూర్తి విశ్రాంతి. నెలకు మూడొందల రూపాయల పెన్షనూ. అంతవరకూ వేసిన దాదాపు యాభై చిత్రాలే అతని ఆస్తులు.

క్రమేణా కాల ప్రవాహంలో విలువలు మారుతుండడం గమ నించేడు. సుందరయ్య పనికి రాని చాల సామాన్లతోబాటు సుందరయ్య వేసిన చాలా చిత్రాలు కూడా నెమ్మదిగా అటక ఎక్కేశాయి.

అయితే రోజు మొత్తంమీద ఎక్కువ ఖాళీ దొరకడంవల్లనో, మనస్తాపం ఎక్కువవడం వల్లనో ఏమో ఇప్పుడు చిత్రాలు ఎక్కువ. గానే గీస్తున్నాడు సుందరయ్య. కానీ వాటిల్లో ఏదో మార్పువచ్చింది.

అంతర్లీనంగా ఏదో సందేశమో, జీవిత చిత్రణో, అస్తవ్యస్త సాంఘిక పరిస్థితులో....ఆ చిత్రాల్లో ముఖ్యంగా తొంగి చూసేవి.

రాజధాని నగరంలో భారీ ఎత్తున ప్రభుత్వం జరప తలపెట్టిన చిత్రకళా ప్రదర్శనకు సుందరయ్య చిత్రాల్ని కూడా పంపమని అతని ఆప్తమిత్రుడు రాఘవయ్య సూచిస్తె కాదనలేకపోయాడు సుందరయ్య. కొత్తగా వేసిన చిత్రాలతో పాటు అటక పైనున్న చిత్రాల్లోంచి కొన్నింటిని ఎంపికచేసి; వాటిని రాఘవయ్య ద్వారానే పంపేడు.

చిత్ర కళాప్రదర్శన బ్రహ్మాండంగా ఏర్పాటు చేయబడిందనీ, వందల కొద్ది జనం తొలి రోజునే అమితోత్సాహంతో తిలకించారనీ పేపర్లలో వార్త చదివి చాలా సంతోషించాడు సుందరయ్య.

ఆ సాయంత్రం ఏటి ఒడ్డుకు వ్యాహ్యాళి వెళ్ళిన సుందరయ్య మరి రాలేదు! ప్రకృతి నాస్వాదిస్తూనే అందులో ఐక్యమైపోయాడు. ఆ మర్నాటికి గాని ఆయన పోయిన సంగతి ఎవరికీ తెలియలేదు.

మూరో నాడు సుందరయ్య పేర ఒక టెలిగ్రాం వచ్చింది. చిత్రకళా ప్రదర్శనలో అతని 'మాతృమూర్తి' చిత్రానికి బహుమతి వచ్చిందనీ, 'స్త్రీ విలువ,' 'హింస' చిత్రాలు చెరియొక ఐదువేల రూపాయలకూ అమ్ముడు పోయాయనీ; ¯ంటనే బయల్దేరి రావల్సిందనీ రాఘవయ్య ఇచ్చిన తంతి అది.

వార్త తెల్సి సుందరయ్య భార్య భోరున ఏడ్చింది. తండ్రి దహన సమయంలో కూడ కంట తడిపెట్టని కొడుకుల కళ్ళలో నీళ్ళు తిరిగాయి. సుందరయ్య జీవించి వుంటే వారిని చూసి అనందభాష్పాలు రాల్చేవాడేమో!

*   *   *

ఇప్పుడు సుందరయ్య వేసిన చిత్రాలన్నీ అటక మీంచి కిందికి దిగేయి. మూడు గదుల ఆ యింటి ముందుగదిలో సుందరయ్య వేసిన చిత్రాలు అందంగా అమర్చబడ్డాయి. ఆ చిత్రాల్ని ప్రదర్శించడానికి గాని, కొనుగోలు చేయడానికి గాని వచ్చే వారికోసం ఆ గదిలో నాలుగు కుర్చీలు ఏర్పాటు చేయబడ్డాయి, సుందరయ్య పెళ్ళికి విడిగా తీయించుకున్న ఫోటో, అతను వాడిన కుంచెలూ, రంగులూ, ఇతర పరికరాలు ఒక ప్రక్క ఆయన జ్ఞాపకార్థం అందంగా అమర్చబడ్డాయి!